క్లుప్తంగా

ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్‌కు సన్మానం



భిక్కనూరు : తెలంగాణ ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన కాసాల బాల్‌రాజును బుధవారం భిక్కనూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీంరెడ్డి సన్మానించారు. బాల్‌రాజును శాలువతో పూల మాలతో బీంరెడ్డి సత్కరించి అభినందించారు.



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : ఆగ్రోస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన కాసుల బాలరాజుకు ఎల్లారెడ్డి కాంగ్రెస్ నాయకులు సుభాష్‌రెడ్డి అభినందనలు తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లో ఆయనను సన్మానించారు.

ఎంపీటీసీల ఫోరం కన్వీనర్‌కు..



భిక్కనూరు : మండల ఎంపీటీసీల ఫోరం మండల మాజీ కన్వీనర్ ద్యావర సాయిరెడ్డిని తిప్పాపూర్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రేణుకాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గౌడ సంఘం ప్రతినిధులు దుబ్బాగౌడ్ అంజాగౌడ్ పాల్గొన్నారు.

ముదిరాజ్‌లను బీసీ 'ఏ'లోకి మార్చాలి



బాన్సువాడ : ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి బీసీఏలోకి మార్చే జీవో 15ను వెంటనే అమలు చేయాలని ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు విఠల్ అన్నారు. బుధవారం బాన్సువాడ ముదిరాజ్ సంఘంలో ఆయన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈనెల15వ తేదీ నుంచి 20వ తేదీ వరకు మండల కేంద్రంలోని తహసీల్దార్‌కు, 20న కలెక్టర్ వినతి పత్రాలు ఇవ్వాలని పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శి రఘురామయ్య, మండల అధ్యక్షులు లింగం, బాన్సువాడ అధ్యక్షులు కొంకి విఠల్ తదితరులున్నారు.

బీబీపేట : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ముదిరాజులను బీసీ డీ నుంచి ఏ గ్రూప్‌లోకి మార్చాలని కోరుతూ తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో వాల్ పోస్టర్లను విడుదల చేశారు. మండల సదర్ అధ్యక్షుడు ఇమ్మడి చంద్రం, ముదిరాజ్ సభ్యులు పాల్గొన్నారు.

ఐకేపీలో రికార్డుల తనిఖీ

రాజంపేట : రాజంపేట మండలంలోని ఐకేపీ కార్యాలయంలో బుధవారం మండలంలోని 22 గ్రామ సంఘాల 2023/24 గ్రామ సంఘాల లావాదేవీల తనిఖీలు నిర్వహిస్తున్నామని ఐకేపీ ఏపీఎం సాయిలు తెలిపారు. గ్రామ సంఘాల ఆర్థిక లావాదేవీల పరిశీలన, గ్రామ సంఘాలకు ఇచ్చినటువంటి డబ్బులు వివరాలు, రికవరీలు తదితర తనిఖీలు చేస్తున్నామన్నారు. సీబీవో రాంచందర్ గౌడ్, జనార్దన్, భోజన్న, సీసీలు శ్రీనివాస్ తదితరులున్నారు.

సైబర్ నేరాలపై సమాచారమివ్వాలి



కామారెడ్డి అర్బన్ : విద్యార్థులు షీ టీంలు, సైబర్ నేరాలు, మానవ అక్రమ రవాణ, లోన్ యాప్‌ల గూర్చి కనీస పరిజ్ఞానం కల్గి ఉండాలని కామారెడ్డి సైబర్ సెక్యూరిటీ బృందం పేర్కొంది. బుధవారం కామారెడ్డి తెలంగాణ గిరిజన గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సైబర్ సెక్యూరిటీ బృందం చైతన్య కార్యక్రమం నిర్వహించింది. సైబర్ నేరాలు జరిగిన వెంటనే 1930 నంబర్‌కు ఫోన్ చేసి వివరాలు తెలియ జేయాలన్నారు.

హామీల అమలుపై నిర్లక్ష్యమేల..?

రాజంపేట : ఎమ్మెల్యేగా గెలిచి 8 నెలలు కావస్తున్నా ఇచ్చిన హామీల్లో ఒక్కటి అమలు చేయలేదని బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డిని ఉద్దేశించి రాజంపేట కాంగ్రెస్ అధ్యక్షులు బెస్త చంద్రం మాట్లాడారు. బుధవారం స్థానిక గంగపుత్ర సంఘ భవనంలో మాట్లాడారు. రాజంపేటకు రూ. 8.25 కోట్ల నిధులతో అభివృద్ధి చేస్తానని ఇచ్చిన హామీ అమలు కాలేదన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యుడు హైమద్ అలీ, ఇమ్రాన్ అలీ తదితరులున్నారు.



దోమకొండలో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు



సదాశివనగర్‌లో..



ఎల్లారెడ్డిలో..

లేబర్ కోడ్‌ను రద్దు చేయాలి



రాజంపేటలో..



గాంధారిలో..





కామారెడ్డిలో తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు, రామారెడ్డిలో..

కార్మికులకు కనీస వేతనం రూ. 26వేలు అమలు చేయాలని, బడ్జెట్‌లో ఐసీడీఎస్ విభాగానికి నిధులివ్వాలని, అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లకు సౌకర్యాలు కల్పించాలని, కేంద్రం తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీలు ఇతర కార్మికులు బుధవారం జిల్లావ్యాప్తంగా నిరసనలు వ్యక్తం చేశారు. – సాక్షి నెట్‌వర్క్

హామీలన్నీ నెరవేరుస్తాం





కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు, సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తూ..

గాంధారి(ఎల్లారెడ్డి) : తెలంగాణ ప్రభుత్వ ఖజానాలో పైసల్లేవని, అయినా ఎన్నికల ప్రచారంలో తాను ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తానని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు అన్నారు. బుధవారం ఆయన మండలంలో పర్యటించారు. స్థానిక రైతు వేదికలో కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. మండల కేంద్రంలో గ్రామం చుట్టూ ఉన్న వాగుపై రెండు చోట్ల వంతెనలు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించామన్నారు. పోచమ్మ రేవు, సంగెం రేవు వద్ద వంతెనలు నిర్మించాల్సి ఉందన్నారు. రూ. 6 కోట్లతో అంచనాలు వేశామన్నారు. గత ప్రభుత్వంలో ప్రారంభమైన గాంధారి–బాన్స్‌వాడ రహదారి అభివృద్ధి పనుల్లో బాగంగా బుగ్గ గండి ప్రాంతంలో నిలిచిపోయిన పనులను ప్రారంభించామన్నారు. తాగునీటి సమస్య పరిష్కరిస్తామన్నారు. మొండి సడక్–నర్సాపూర్ రోడ్డు అభివృద్ధి కోసం ప్రతిపాదనలు పంపించామన్నారు. మాజీ జెడ్పీటీసీ సభ్యుడు శంకర్ నాయక్, మాజీ ఎంపీటీసీలు తూర్పు రాజు, కామెల్లి బాల్‌రాజు, మాజీ సర్పంచ్ సంజీవ్, తహసీల్దార్ సతీష్ రెడ్డి, ఎంపీడీవో రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిలో..

ఎల్లారెడ్డి : ఎల్లారెడ్డిలో రూ. 3.50 కోట్లతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు బుధవారం శంకుస్థాపన చేశారు. పట్టణంలోని 1, 2, 3, 11వ వార్డుల పరిధిలో సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. పనులను నాణ్యతగా చేపట్టాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీనివాస్, మహేశ్వరి, కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు సాయిబాబా, వినోద్‌గౌడ్, సొసైటీ వైస్ చైర్మన్ ప్రశాంత్‌గౌడ్, కౌన్సిలర్ కుడుముల సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులున్నారు.

ఉపాధ్యాయుల సేవలు మరవలేనివి



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఆర్డీవో ప్రభాకర్

ఎల్లారెడ్డి : ఉపాధ్యాయుల సేవలు మరవలేనివని ఆర్డీవో మన్నె ప్రభాకర్ అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ఉపాధ్యాయుల పదవీ విరమణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎంతో మంది విద్యార్థుల జీవితాలను తీర్చి దిద్దిన రవీందర్, పోచాగౌడ్‌ను ఆర్డీవో శాలువ, పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈవో వెంకటేశం, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

రాజంపేటలో..

రాజంపేట : జిల్లా పరిషత్ ఆరుగొండ పాఠశాల నుంచి బదిలీపై వెళ్తున్న ఫిజికల్ డైరెక్టర్ బాణాల భాస్కర్ రెడ్డి, తెలుగు ఉపాధ్యాయులు వెంకటేశ్ సేవలు మరువలేనివని హెచ్‌ఎం పూర్ణచంద్రరావు అన్నారు. బుధవారం పాఠశాలలో వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సాగర్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ పుష్ప నరసింహులు, ఎస్‌ఎంసి మాజీ చైర్మన్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

బాన్సువాడలో..

బాన్సువాడ : పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను బుధవారం ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. పాఠశాలలో పని చేసిన ఖలీల్, భ్రమరాంబ లలితాదేవి, స్వప్నలు ఇటీవల ఇతర పాఠశాలలకు బదిలీ అయ్యారు. హెచ్‌ఎం విఠల్, ఉపాధ్యాయులు షల్యానాయక్, సురేందర్, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే



కామారెడ్డి క్రైం : ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు బుధవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను బహూకరించారు. అనంతరం ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలు, తదితర అంశాలపై చర్చించారు.

లింగంపేటలో పీర్ల ప్రతిష్ఠాపన



లింగంపేట(ఎల్లారెడ్డి) : లింగంపేట మండల కేంద్రంలోని నాయకోని గల్లీలో పీర్ల మసీదులో బుధవారం నిర్వాహకులు పీర్లను ప్రతిష్ఠించారు. మొహర్రం పండుగను పురస్కరించుకొని వారం రోజుల ముందు పీర్లను నెలవంక చూసిన అనంతరం ప్రతిష్ఠించారు. టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి



దోమకొండ : గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని మండల ప్రత్యేక అధికారి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భాగ్యలక్ష్మి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో పాల్గొన్న పరిసరాల పరిశుభ్రతపై పరిశీలన చేశారు. సీజనల్ వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తగా ప్రతి గ్రామంలో వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటించాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మండల పరిషత్ అభివద్ధి అధికారి రమేష్ పంచాయతీ కార్యదర్శి సౌజన్య ఉన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



రామారెడ్డి : ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో జీపీ వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి 11న కామారెడ్డి కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలని యూనియన్ రాష్ట్ర నాయకులు రమేశ్ పేర్కొన్నారు. రామారెడ్డిలో బుధవారం మాట్లాడారు. జీపీ సమస్యలపై గ్రామాల్లో పర్యటించారు. ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు ప్రకాష్, జీపీ కార్మికులు, సైయ్యద్, రాజారాం తదితరులున్నారు.

వీడీసీ చైర్మన్‌గా ఆనంద్

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండలంలోని పద్మాజివాడిలో బుధవారం గ్రామాభివృద్ధి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మడిపెద్ది ఆనంద్, ఉపాధ్యక్షుడిగా గంగాధర్ రావు, కార్యదర్శిగా మామిండ్ల కాశయ్య, కోశాధికారిగా ఎల్లాగౌడ్, సహాయ కార్యదర్శిగా సాగర్‌లను ఎన్నుకున్నారు.

గుండెపోటుతో రైతు మృతి

బాన్సువాడ : బీర్కూర్ మండలం కిష్టాపూర్‌కు చెందిన రైతు గైని రాజు(40) మంగళవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. ఉదయం పొలం వద్ద రాజుకు చాతినొప్పి రాగా బాన్సువాడలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. రాజు నిజామాబాద్‌కు వెళ్లేందుకు సిద్ధమవుతుండగా ఒక్కసారిగా కుప్పకూలాడు. అక్కడే మృతి చెందడంతో కుటుంబ సభ్యులు ఇంటికి తీసుకెళ్లారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి



మొక్కల గుంతలను పరిశీలిస్తున్న ఎంపీవో

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : వన మహోత్సవంలో ప్రతిఒక్కరూ మొక్కలను నాటాలని ఎంపీవో ప్రకాష్ అన్నారు. బుధవారం మండలంలోని రుద్రారం గ్రామంలో మొక్కల కోసం తీస్తున్న గుంతలను పరిశీలించారు. వనమహోత్సవంలో మొక్కలను నాటి లక్ష్యాన్ని పూర్తి చేయాలని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సిద్దు తదితరులున్నారు.

బాధ్యతగా తీసుకోవాలి

పెద్దకొడప్‌గల్(జుక్కల్) : మొక్కలు నాటడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని ఇన్‌చార్జి ఎంపీడీవో సూర్యకాంత్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని పల్లె ప్రకృతి వనంలో వన మహోత్సవంలో భాగంగా కార్యక్రమం నిర్వహించి ఎంపీడీవో సూర్యకాంత్ సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఏపీవో సుదర్శన్, టీఏ అమరేందర్ కార్యదర్శి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నాటిన మొక్కను సంరక్షించాలి

బాన్సువాడ రూరల్ : వనమహోత్సవంలో భాగంగా నాటిన ప్రతి మొక్కను కంటికి రెప్పలా సంరక్షించాలని బాన్సువాడ ఎంపీడీవో బషీరుద్దీన్ సూచించారు. బుధవారం ఆయన బాన్సువాడ మండలం దేశాయిపేట్ గ్రామంలోని ఆరోగ్య ఉపకేంద్రం ఆవరణలో గ్రామస్తులతో కలిసి మొక్కలు నాటారు. జీపీ కార్యదర్శి రవి, ఆరోగ్య కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పిట్లంలో..

పిట్లం(జుక్కల్) : జీపీ పరిధిలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఇంటింటికీ ఆరు మొక్కలు చొప్పున 400 మొక్కలను ఎంపీడీవో కమలాకర్, జీపీ సిబ్బందితో కలిసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి యాదగిరి, సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



భిక్కనూరు : కార్మికుల డిమాండ్‌ల దినోత్సవం సందర్భంగా భిక్కనూరు మండల కేంద్రంలో ఆశవర్కర్లు ప్రభుత్వ వైద్యురాలు యెమిమాకు, తహసీల్దార్ శివప్రసాద్‌లకు బుధవారం వినతి పత్రాలను అందజేశారు. వైద్యసిబ్బందితో సమానంగా తమకు వేతనాలు ఇవ్వడంతో పాటు తమ సమస్యలన్నింటినీ తీర్చాలంటూ వినతిపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు సంతోష, గీత, లక్ష్మి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

మిత్రుడి కుటుంబానికి చేయూత



రాజంపేట : రెండు రోజుల క్రితం తలమడ్ల గ్రామానికి చెందిన సుంకరి ప్రవీణ్ గుండెపోటుతో మరణించగా ఆయనకు భార్య, ఇద్దరు ఆడపిల్లలున్నారు. ప్రవీణ్ గతంలో వీఆర్‌ఏ పనిచేసేవాడు. ప్రభుత్వం వారిని ఇతర శాఖలకు మార్చగా ప్రస్తుతం ఆయన వ్యవసాయశాఖలో విధులు నిర్వహిస్తున్నాడు. రెండురోజుల క్రితం గుండెపోటుతో ప్రవీణ్ మృతిచెందగా 2005–06 పదో తరగతి ప్రవీణ్ మిత్రులు బుధవారం రూ. 12వేలు ఆర్థికసాయం చేశారు.

బల్దియా ఎదుట కార్మికుల ధర్నా



ధర్నా చేస్తున్న కార్మికులు

బాన్సువాడ : బాన్సువాడ మున్సిపల్ కార్యాలయం ఎదుట బుధవారం కార్మికులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు ఖలీల్ మాట్లాడుతూ ఐదేళ్లుగా కార్మికుల వేతనాల నుంచి జీతం పీఎఫ్ కట్టాలని వేతనాలు కట్ చేస్తున్న పీఎఫ్, ఈఎస్‌ఐలు మాత్రం కట్టడడం లేదన్నారు. అధికారులకు ఎన్నిసార్లు నోటీసులు ఇచ్చిన పట్టించుకోవడం లేదని అన్నారు. తాను బాన్సువాడకు కొత్తగా వచ్చానని, కార్మికుల సమస్యలు పరిష్కరిస్తానని ఇన్‌చార్జి కమిషనర్ శ్రీహరి రాజు హామీ ఇవ్వడంతో కార్మికులు ధర్నాను విరమింపజేశారు.

విద్యార్థులు ఆవేశాలకు గురికావొద్దు



సదాశివనగర్(ఎల్లారెడ్డి) : విద్యార్థులు క్షణికావేశాలకు లోనుకావొద్దని మానసిక వైద్య నిపుణుడు రమణ సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. మత్తు పదార్థాల జోలికి వెళ్లవద్దని, మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారిణి ఆస్మా, ప్రిన్సిపాల్ అజ్మల్‌ఖాన్, సీహెచ్‌వో నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

భిక్కనూరు : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వ వైద్యురాలు యెమిమా బుధవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. పరిసరాల శుభ్రతతో కలిగే మేలు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

హన్మాజీపేట్‌లో..

బాన్సువాడ రూరల్ : మండలంలోని హన్మాజీపేట్‌లో బుధవారం బాన్సువాడకు చెందిన సెవెన్ హిల్స్ ఆస్పత్రి ఆధ్వ ర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. మాజీ సర్పంచ్ సుభాష్, జీపీ కార్యదర్శి రాజేష్‌కుమార్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

అయ్యప్ప ఆలయంలో అన్నదానం

కామారెడ్డి అర్బన్ : స్థానిక శ్రీఅయ్యప్ప ఆలయంలో ప్రతి బుధవారం చేసే అన్నదానం కార్యక్రమంలో ప్రతి ఒక్కరికి అవకాశం కల్పిస్తున్నట్లు ఆలయ కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షుడు పట్నం రమేష్, ప్రధాన కార్యదర్శి గొనే శ్రీనివాస్ అన్నారు. బుధవారం చిలుకూరి దయాకర్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు పంపరి లక్ష్మణ్, లక్ష్మీకాంతం, వలపిశెట్టి భాస్కర్, పబ్బ వేణు, సిద్దంశెట్టి కృష్ణ, ప్రేంచంద్ తదితరులు పాల్గొన్నారు.

పథకాలను వినియోగించుకోవాలి



లింగంపేట(ఎల్లారెడ్డి) : మండలంలోని భవానిపేట, లింగంపేట, అయ్యపల్లితండా, కొయ్యగుండు తండా, నల్లమడుగుచ జగదాంబతండాలకు చెందిన పలువురు లబ్దిదారులకు బుధవారం కల్యాణ లక్ష్మి చెక్కులు ఎల్లారెడ్డి క్యాంప్ ఆఫీస్‌లో ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు అందజేశారు.మండల పార్టీ అధ్యక్షుడు నారాగౌడ్, యుత్ అధ్యక్షుడు రాజు, నగేష్, సాయికుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాచారెడ్డి ఎస్సైగా అనిల్



మాచారెడ్డి : మాచారెడ్డి ఎస్సైగా ఎస్ అనిల్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మొన్నటివరకు పని చేసిన శ్రీనివాస్ గౌడ్ బదిలీపై సీసీఎస్‌కు వెళ్లారు. కామారెడ్డి టౌన్ ఎస్సైగా పనిచేసిన అనిల్ మాచారెడ్డికి వచ్చారు.

అసైన్డ్ భూముల సమస్యను పరిష్కరించండి



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : నాగిరెడ్డిపేట మండలంలోని వివిధ గ్రామాలలో నెలకొన్న అసైన్ భూముల సమస్యను పరిష్కరించాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ కోరారు. ఈ మేరకు కలెక్టరేట్ కార్యాలయంలో బుధవారం ఆయన కలెక్టర్‌ను కలిశారు. నాగిరెడ్డిపేట మండలంలోని పోచారం, మాల్తుమ్మెద, లింగంపల్లి, తాండూర్ గ్రామాల్లో అసైన్‌మెంట్ భూములకు పట్టాపాసుపుస్తకాలు రాకపోవడం వల్ల చాలామంది రైతులు ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్‌కు ఎమ్మెల్యే వివరించారు. ఆయనవెంట కాంగ్రెస్ మండలాధ్యక్షుడు శ్రీధర్‌గౌడ్, మాల్తుమ్మెద సొసైటీ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులున్నారు.

సంక్షిప్తం

పదవి లేకున్నా ప్రజాసేవ చేస్తా..



ఎల్లారెడ్డి : తనకు పదవి లేకున్నా ప్రజలకు సేవ చేస్తానని మాజీ మున్సిపల్ చైర్మెన్, కౌన్సిలర్ కుడుముల సత్యనారాయణ అన్నారు. బుధవారం ఎల్లారెడ్డిలో మాట్లాడుతూ తన హయాంలో ఎల్లారెడ్డిలో 30 ఏళ్ళలో జరగని అభివృద్ధి నాలుగున్నర ఏళ్లలో జరిగిందన్నారు. చిల్డ్రన్ పార్కు, సెంట్రల్ లైటింగ్, బస్టాండ్, సీసీ రోడ్డు నిర్మాణ పనులు జరిగాయన్నారు. నాలుగున్నరేళ్లలో మున్సిపాలిటిలో ఎలాంటి అవినీతి జరగలేదన్నారు. తన అవిశ్వాసానికి ముందుండి మాజీ ఎమ్మెల్యే సురేందర్ నడిపించారన్నారు. 20 ఏళ్లు తాను సురేందర్‌కు సేవ చేశానన్నారు.

బీజేపీ మండల కార్యవర్గం ఎన్నిక

భిక్కనూరు : మండల బీజేపీ నూతన కార్యవర్గాన్ని మండలాధ్యక్షుడు ఉప్పరి రమేష్ బుధవారం ప్రకటించారు. ఉపాధ్యక్షుడిగా నాగార్తి నరేందర్‌రెడ్డి, ఏనుగు శ్యాంరెడ్డి, వలకొండ సాయిరెడ్డి, పూస శంకర్ అరిగే నర్సింలు, గంగాధరి రాంచంద్రం, ప్రధాన కార్యదర్శులుగా ఏలేటి గణేశ్‌రెడ్డి, అత్తెల్లి తిర్మలేష్, సహాయ కార్యదర్శులుగా లింగి స్వామి, ఏనుగు రవీందర్‌రెడ్డి, గొలిపర్తి రాజేందర్, బల్ల బాల్‌లింగం, ఎం చంద్రారెడ్డి, పల్లె వెంకటి కోశాధికారి మహేందర్‌రెడ్డి, బీజేవైఎం మండలాధ్యక్షుడిగా బత్తుల ఆనంద్ ఎన్నికయ్యారు.

బీమా చెక్కు పంపిణీ

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండలంలోని భూంపల్లి గ్రామంలో బుధవారం పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో బీమా చెక్కును పంపిణీ చేశారు. రజనీకాంత్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా ఆ బాధిత కుటుంబానికి నిజామాబాద్ పోస్టల్ అధికారి రూ.10లక్షల బీమా చెక్కును అందజేశారు.

వసతి గృహాల్లో బోర్డులు అమర్చాలి

కామారెడ్డి అర్బన్ : జిల్లాలోని విద్యార్థుల సంక్షేమ గృహాల్లో సమాచార హక్కు చట్టం కింద వసతి గృహానికి సంబంధించి ప్రాథమిక సమాచారం, సమాచార అధికారులు, సహాయ అధికారుల బోర్డులను వెంటనే ఏర్పాటు చేయాలని స.హ. చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర కార్యదర్శి లెగ్గెల రాజు, జిల్లా సలహాదారుడు డి.లింగమయ్య ఎస్సీ సంక్షేమ జిల్లా అధికారి జి.రజితకు వినతి పత్రం అందజేశారు.

మెగా డీఎస్సీని ప్రకటించాలి

బాన్సువాడ రూరల్ : ఇటీవల పదవీవిరమణ, ప్రమోషన్లతో ఏర్పడిన ఖాళీలను కలుపుకుని ప్రభుత్వం మెగా డీఎస్సీని ప్రకటించాలని బీజేపీ బాన్సువాడ అసెంబ్లీ కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇటీవల టెట్ ఫలితాల్లో 50వేల మంది అర్హత సాధించారని వారికి డీఎస్సీకి అవకాశం కల్పించాలన్నారు.

ఐటీఐలో అడ్మిషన్లు జరిగేలా చూడాలి



ఎల్లారెడ్డి : ఎల్లారెడ్డి ఐటీఐ కళాశాలలో అడ్మిషన్లు నిర్వహించేలా చర్యలను తీసుకోవాలని స్థానిక యువకులు ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావుకు బుధవారం వినతిపత్రం అందించారు. ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఆరు కోర్సులకు కేవలం ఒక్క కోర్సుకు మాత్రమే అడ్మిషన్లు నిర్వహిస్తున్నారని యువకులు షఫీ, రాజు తదితరులు పేర్కొన్నారు.